# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన


- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 320 శనివారం 13 జూలై 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# ఐటీ పేయర్స్‌కు నో రుణమాఫీ



- రైతుల రుణాలు మాఫీ చేయాలని సంకల్పించిన తెలంగాణ ప్రభుత్వం..
- లబ్ధిదారుల ఎంపికపై ముమ్మరంగా కసరత్తు
- రైతు రుణమాఫీమార్గదర్శకాలపై అధికారుల కసరత్తు
- ఆదాయపన్ను చెల్లింపుదారులను రాజకీయ నేతలను, ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించే అవకాశాలు
- రైతు రుణమాఫీకి అర్హత పొందే లబ్ధిదారుల లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమైన వ్యవసాయశాఖ అధికారులు

హైదరాబాద్

ఆగస్టు 15లోగా ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుల రుణాలు మాఫీ చేయాలని సంకల్పించిన తెలంగాణ ప్రభుత్వం.. అందుకు తగ్గట్లుగా లబ్ధిదారుల ఎంపికపై ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. పేద రైతులెవ్వరూ నష్టపోకూడదంటూనే... అనర్హులకు సైతం ఒక్కపైసా ముట్టచెప్పకూడదని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను గట్టిగానే హెచ్చరించారు. దీంతో రైతు రుణమాఫీమార్గదర్శకాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆదాయపన్ను చెల్లింపుదారులను రాజకీయ నేతలను, ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించే అవకాశాలు ఉన్నాయి. అయితే ఐటీ రిటర్న్ దాఖలు చేసే రైతులు, చిరు ఉద్యోగులను మాత్రం ఇందులో నుంచి మినహాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైతు రుణమాఫీకి అర్హత పొందే లబ్ధిదారుల లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమైన వ్యవసాయశాఖ అధికారులు... పకడ్బందీగా మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. - మిగతా3లో

# టీబీజేపీ కొత్త బాస్ ఎవరు

నెలఖరుకే కొత్త సారథికి పగ్గాలు అప్పగించే ఛాన్స్

అందరికంటే ముందు రేసులో ఈటల రాజేందర్ ఉన్నా..

రఘునందన్, ధర్మపురి అర్వింద్ నుంచి గట్టి పోటీయే ఉంది

ముగ్గురిలో ఒకరికి ఛాన్స్ దక్కుతుందని ప్రచారం



హైదరాబాద్

ఈ నెలఖరుకే కొత్త సారథికి పగ్గాలు అప్పగించే ఛాన్స్ కనిపిస్తోంది. అందరికంటే ముందు రేసులో ఈటల రాజేందర్ ఉన్నా.. ఆయనకు రఘునందన్, ధర్మపురి అర్వింద్ నుంచి గట్టి పోటీయే ఉంది. ఈ ముగ్గురిలో ఒకరికి ఛాన్స్ దక్కుతుందని ప్రచారం జరుగుతున్న టైమ్‌లో.. ఎవరికివారు తమ బలాబలాలను హైకమాండ్ ముందు ఉంచుతున్నారు. ఇప్పటికే తెలంగాణలో బీజేపీ తన ఉనికిని క్రమంగా విస్తరిస్తూ వచ్చింది. ఎన్నికలు ఏవైనా కమల - మిగతా3లో




## సీఎం కేజ్రీవాల్ తాత్కాలిక బెయిల్ మంజూరు

- 5 షరతులు విధించిన కోర్టు
- సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు ఉపశమనం
- షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్ట్ మంజూరు
- సీఎం కార్యాలయాన్ని సందర్శించడానికి వీల్లేదు
- గవర్నర్ అనుమతి లేకుండా అధికారిక ఫైల్లపై సంతకం చేయడానికి వీల్లేదని కోర్టు స్పష్టం

# టార్గెట్ ఎందుకు మిస్సైంది

- పార్లమెంట్ ఎన్నికలల్లో 14 సీట్లకు టార్గెట్ పెట్టుకున్న కాంగ్రెస్
- అందుకు తగ్గట్లు పోస్టుమార్డం కోసం కురియన్ కమిటీని నియమించిన అధిష్టానం
- గతంతో పోలిస్తే ఇప్పుడు విపక్ష పార్టీలు సైతం బలాన్ని పెంచుకున్నాయి..
- ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఫలితాలపై పోస్టుమార్టం
- లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఆశించిన మేర ఫలితాలు సాధించకపోవడానికి కారణాలపై ఆరా
- రియన్ కమిటీ ముందు తమ ఓటమికి కారణాలు చెప్పుకునేందుకు అభ్యర్థులు పోటీ
- క్షేత్ర స్థాయిలో పర్యటనలు జరిపి నివేదికను హైకమాండ్‌ను సమర్పించనున్న కురియన్ కమిటీ



హైదరాబాద్

లోక్ సభ ఎన్నికలు ముగిశాయి.. ఎన్డీఏ అధికారాన్ని చేపట్టింది.. గతంతో పోలిస్తే ఇప్పుడు విపక్ష పార్టీలు సైతం బలాన్ని పెంచుకున్నాయి.. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఫలితాలపై పోస్టుమార్టం మొదలుపెట్టింది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఆశించిన మేర ఫలితాలు సాధించకపోవడానికి కారణాలపై ఆరా తీసేందుకు ఎఐసిసి నియమించిన జేపీ కురియన్ నేతృత్వంలోని నిజ నిర్ధారణ త్రిసభ్య కమిటీ హైదరాబాద్ చేరుకుంది. కమిటీ సభ్యులకు పీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ స్వాగతం పలికారు. కురియన్‌తో పాటు రకీబుల్ హుస్సేన్, పర్గత్‌సింగ్‌లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు గాంధీభవన్‌లో పార్టీ సీనియర్ నేతలతో వరుసగా భేటీ అవుతారు. రియన్ కమిటీ ముందు తమ ఓటమికి కారణాలు చెప్పుకునేందుకు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ప్రధానంగా సొంత - మిగతా3లో




## జూన్ 25ను 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించిన కేంద్రం

- ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్రమంత్రి అమిత్ షా
- ఎమర్జెన్సీని విధించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారన్న కేంద్రమంత్రి
- ప్రజాస్వామ్యం గొంతును, మీడియా గొంతును నొక్కేశారన్న అమిత్ షా

# గులాబీ నేతల్లో మౌనం?

- ఫిరాయింపులతో భారత రాష్ట్ర సమితికి భయం
- ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు.
- ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు
- త్వరలో లెజిస్లేటివ్ పార్టీని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ సవాల్




హైదరాబాద్

పదేళ్ల అధికారం తర్వాత ప్రతిపక్షంలో కూర్చున్న భారత రాష్ట్ర సమితికి ఫిరాయింపుల భయం పట్టుకుంది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. త్వరలో లెజిస్లేటివ్ పార్టీని విలీనం చేసుకుంటామంటూ కాంగ్రెస్ సవాల్ చేస్తోంది. ఇంకోవైపు పార్టీ అధినేత కేసీఆర్ చుట్టూ కేసుల ఉచ్చు బిగిసుకుంటోంది. మరోవైపు ఎమ్మెల్సీ కవిత ఇంకా బెయిల్ రాక జైల్లోనే ఉండాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో కేంద్రంలో అధికారంలో ఉన్న రెండు పార్టీలకు బీఆర్ఎస్ ప్రత్యర్థిగా ఉంది. దీంతో ఈ రానున్న రోజులు మరింత పార్టీకి గడ్డుకాలంగా కనిపిస్తుందని పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి. ఇన్ని పరిణామాల మధ్య పార్టీ కీలక నేతలు కేటీ రామారావు, హరీష్ రావు వారం రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు. కవిత మెయిల్ కోసం - మిగతా3లో



## అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వాలి

- ఎటువంటి కారణం లేకుండా మెకానికల్‌గా స్టే ఆదేశాలు ఉండరాదు
- అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ రిలీఫ్‌ను అడ్డుకోవాలి
- చాలా క్యాజువల్‌గా బెయిల్‌పై స్టే ఇచ్చి, నిందితుడి స్వేచ్ఛను అడ్డుకోరాదు
- ఉగ్రవాదం లాంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని స్టేతో అడ్డుకోవచ్చు

# జపాన్‌లో లాఫ్ రూల్



**టోక్యో :** రోజులో మీరు ఎంత సేపు నవ్వుతారు..? అసలు నవ్వుతారా..? ఈ ప్రశ్నలు చాలా సిల్లీగా అనిపిస్తుండొచ్చు. కానీ మనకున్న రకరకాల ఒత్తిళ్ల నుంచి పైసా ఖర్చు లేకుండా బయటపడే మార్గం నవ్వడం మాత్రమే. అందుకే లాఫింగ్ ఎక్సర్‌సైజ్‌లు చేయండి అంటూ చాలా మంది ఎక్స్‌పర్ట్స్ సలహాలు ఇస్తున్నారు. బలవంతంగా అయినా కాసేపు నవ్వు కోండి అని చెబుతున్నారు. జపాన్ ఈ విషయంలో ఓ అడుగు ముందుకు వేసింది. "చచ్చినట్టు నవ్వాల్సిందే" అని కొత్త రూల్ తీసుకొచ్చింది. ఆ దేశంలో ఇప్పుడదో చట్టం కూడా అయిపో యింది. పౌరులంతా రోజుకి కనీసం ఒక్కసారైనా కచ్చితంగా నవ్వి తీరాల్సిందే. అలా చేస్తే గుండెపోటు ముప్పు తగ్గిపోతుం దట. అందుకే ఇలా కండీషన్ పెట్టింది.నార్త్ జపాన్‌లో యమగర్తలో ఆర్డినెన్స్ కూడా పాస్ చేసింది ప్రభుత్వం. స్థానిక యూనివర్సిటీలో నవ్వుపై పరిశోధనలు చేసి, గుండెపోటు తగ్గిస్తుందని కన్‌ఫమ్ చేసుకున్నాకే ఈ ఆర్డినెన్స్ ఇచ్చారు అధికారులు. గత వారమే ఈ నిబంధన తీసుకొచ్చారు. నిజాని కి ఐదేళ్ల క్రితమే ఓ హెల్త్ జర్నల్‌లో ఇందుకు సంబంధించిన ఓ ఆర్టికల్ పబ్లిష్ అయింది. "నవ్వుతో కలిగే ప్రయోజనాలు" అనే టాపిక్‌పై లోకల్‌గా యమగట యూనివర్సిటీలో రీసెర్చ్ జరిగింది. ఇంత రీసెర్చ్ జరిగిన తరవాతే రూల్ తీసుకొచ్చారు. రోజుకోసారి నవ్వడం ద్వారా మానసికంగా, శారీరకంగా కలిగే ప్రయోజనాలేంటో ప్రజలకు అర్థం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ నిబంధన తీసుకొచ్చినట్టు ప్రభుత్వం వివరణ ఇస్తోంది. అటు వర్క్ ప్లేసెస్‌లోనూ ఈ రూల్‌ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు అందాయి. పని వాతావరణం ఎప్పుడూ సంతోషంగా ఉండాలని తేల్చిచెప్పారు. అంతే కాదు. ప్రతి నెల 8వ రోజుని "డే ఆఫ్ లాఫ్టర్"గా జరుపుకోనున్నారు. అయితే..ఈ రూల్‌పై భిన్నాభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మంచిదే అంటుంటే మరి కొందరు ఇదేం రూల్ అని మండి పడుతున్నారు. నవ్వాలా వద్దా అన్నది వ్యక్తిగత ఇష్టమని, రాజ్యాంగం కల్పించే హక్కుని కాదని బలవంతంగా నవ్వమంటారా అని ప్రశ్నిస్తున్నారు. నవ్వడం ఎంత ముఖ్యమైనప్పటికీ కొంత మంది లోలోపలే హ్యాపీగా ఫీల్ అవుతారని, అలాంటి వాళ్లూ నవ్వాలని ఒత్తిడి తీసుకురావడం సరికాదని వాదిస్తున్నారు. అంతే కాదు. ఆరోగ్య కారణాల వల్ల నవ్వలేని వాళ్లకి ఈ రూల్ నుంచి మినహాయింపు ఇవ్వాలనీ అంటున్నారు.నవ్వడం ఎంత మంచిదే అయినా ఇలా బలవంతం చేసి నవ్వించడం వల్ల ఎలాంటి ఉపయోగముండదని తేల్చి చెబుతున్నారు. అంతకు ముందు రీసెర్చ్ కోసం 17 వేల మందిపై స్టడీ చేశారు. వాళ్లందరూ ఎప్పుడెప్పుడు ఎంత సేపు నవ్వుతారో అని అడిగి తెలుసుకున్నారు. కొన్నేళ్ల పాటు వాళ్ల హెల్త్ రికార్డ్‌ని ట్రాక్ చేశారు. వారంలో కనీసం ఓసారైనా నవ్విన వాళ్లలో గుండె సంబంధిత సమస్యలు చాలా అరుదుగా కనిపించాయి. నెలకోసారి నవ్వే వాళ్లలో కొన్ని సమస్యలు కనిపించాయి. ఈ రీసెర్చ్ ఆధారంగానే ప్రభుత్వం అక్కడ నిబంధన తీసుకొచ్చింది.

## ఎమర్జెన్సీపై డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు




ఎమర్జెన్సీకి నిరసనగా జూన్ 25న రాజ్యాంగ హత్యా దినంగా పాటించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. ఎమర్జెన్సీ అనంతరం కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని పాలించిందని, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు ప్రధానులుగా వ్యవహరించారని గుర్తుచేశారు. ఈ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించారని డీకే శివకుమార్ చెప్పుకొచ్చారు. కాగా, 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన రోజును ఇకపై ఏటా సంవిధాన్ హత్యా దినంగా పాటించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం ప్రకటించారు. జూన్ 25ను సంవిధాన్ హత్యా దివస్‌గా కేంద్రం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అమిత్ షా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో లక్షలాది మందిని కటకటాల్లోకి నెట్టారని బీజేపీ ఆరోపిస్తోంది. ఎమర్జెన్సీ రోజులకు నిరసనగా సంవిధాన్ హత్యా దివస్‌ను పాటించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి దేశంలో చీకటి అధ్యాయానికి తెరలేపారని ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ అగ్రనేతలు వీలుచిక్కినప్పుడల్లా కాంగ్రెస్‌పై విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. రాజ్యాంగాన్ని ఏమాత్రం ఖాతరు చేయని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాజ్యాంగం పట్ల ప్రేమ ఒలకబోస్తోందని పలు సందర్భాల్లో కాషాయ నేతలు కాంగ్రెస్‌పై భగ్గుమన్నారు.

## సీఎం కేజ్రీవాల్ తాత్కాలిక బెయిల్ మంజూరు..



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలపై అరెస్ట్ అయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను సుప్రీంకోర్ట్ శుక్రవారం మంజూరు చేసింది. మొత్తం 5 షరతులతో సుప్రీంకోర్ట్ బెయిల్ విధించింది. సీఎం కార్యాలయాన్ని సందర్శించడానికి వీల్లేదని, గవర్నర్ అనుమతి లేకుండా అధికారిక ఫైళ్లపై సంతకం చేయడానికి వీల్లేదని కోర్ట్ స్పష్టం చేసింది. బెయిల్ కోసం రూ.50,000 వ్యక్తిగత పూచికత్తు చెల్లించాలని పేర్కొంది. ఇక ఢిల్లీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, సాక్షులలో ఎవరితోనూ మాట్లాడకూడదు లేదా కేసుతో సంబంధించిన ఫైల్స్ జోలికి వెళ్లొద్దని స్పష్టం చేసింది. కాగా ఈ మధ్యంతర బెయిల్‌ను పొడిగించవచ్చు లేదా ఎక్కువ మంది సభ్యులతో కూడిన బెంచ్ రీకాల్ చేయవచ్చునని సుప్రీంకోర్ట్ పేర్కొంది. కాగా ఈడీ కేసులో బెయిల్ దొరికినప్పటికీ ఆయన జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. ఈ బెయిల్ లభించడానికి కొన్ని గంటల ముందే ఇదే ఎక్సైజ్ పాలసీ వ్యవహారంలో సీబీఐ కేసులో కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్ట్ పొడిగించింది. దీంతో ఆయన జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు.

## 'మోదీ ప్రభుత్వ ప్రకటనపై ఘాటుగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ :** దేశంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన జూన్ 25వ తేదీని ఇకపై సంవిధాన్ హత్య దినోత్సవంగా జరపాలని నిర్ణయించినట్లు మోదీ ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. ఈ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ తనదైనశైలిలో స్పందించింది. జూన్ 4వ తేదీని 'మోదీ ముక్త దివస్'గా జరుపుకోవాలని హస్తం పార్టీ పిలుపునిచ్చిం ది. దేశంలో ఇటీవల సార్వత్రిక ఎన్నికల పోలింగ్ వివిధ దశల్లో జరిగింది. ఆ ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడ్డాయి. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. దాంతో ప్రభుత్వ ఏర్పాటుకు 293 మంది సభ్యులు కావాల్సి ఉంది. ఆ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ తన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలపై ఆధార పడాల్సి వచ్చింది. అలా మోదీ ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో జూన్ 25వ తేదీపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్ పైవిధంగా స్పందించారు. అంతేకాదు.. మోదీ ప్రస్తుత పాలనలో దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుం దన్నారు. పదేళ్ల క్రితమే కపటత్వంతో అప్రకటిత ఎమర్జెన్సీని భారత ప్రజలపై జీవశాస్త్రేతర ప్రధానమంత్రి విధించారని ఆయన పేర్కొన్నారు. అయితే 2024, జూన్ 4వ తేదీన నిర్ణయాత్మకంగా.. వ్యక్తిగతంగా.. రాజకీ యంగా.. నైతికంగా నరేంద్ర మోదీ ఓటమిపాలైయ్యా రన్నారు. ఆ క్రమంలోనే జూన్ 4వ తేదీన ఇకపై మోదీ ముక్తి దివాస్ జరుపుకోవాలని జైరాం రమేష్ తన ట్విట్‌లో స్పష్టం చేశారు. అంతేకాదు.. భారత రాజ్యాంగం, అందు లోని సూత్రాలు, విలువలతోపాటు రాజ్యాంగ సంస్థలపై ఓ క్రమపద్ధతిలో ఈ జీవ శాస్త్రేతర ప్రధాన మంత్రి దాడి చేస్తున్నారంటూ మోదీపై మండిపడ్డారు. మనుస్మృతి స్ఫూర్తి ప్రేరణతో రూపొందించలేదనే కారణంతో జీవశాస్త్రేతర ప్రధానమంత్రితోపాటు ఆయన పరివారం భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ఈ జీవశాస్త్రేతర ప్రధానమంత్రికి డెమోక్రసి అంటే డెమో క్రుషి అని అర్థమైనట్లుగా ఉందని జైరాం రమేష్ తన ట్విట్‌లో ప్రధాని మోదీపై వ్యంగ్య బాణాన్ని సంధించారు.

## శంభు హైవేను ఎలా మూసేస్తారు.. తెరువాలంటూ హర్యానాకు సుప్రీంకోర్టు ఆదేశం





**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన హర్యానాలోని శంభు హైవేను మూసివేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. హైవేను ఎలా బ్లాక్ చేస్తారని ప్రశ్నించింది. శంభు సరిహద్దు హైవేను తెరువాలని, ట్రాఫిక్‌ను అనుమతించాలని హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించింది. కనీస మద్దతు ధరతోపాటు తమ డిమాండ్ల కోసం ఫిబ్రవరి 13న ఛలో ఢిల్లీకి రైతు సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో రైతులను నిలువరించేందుకు శంభు సరిహద్దును హర్యానా ప్రభుత్వం మూసివేసింది. ఘర్షణల నేపథ్యంలో హైవేకు అడ్డుగా సిమెంట్ బారికేడ్లు, ఇనుప తీగలు ఏర్పాటు చేసింది. భారీగా పోలీసులను మోహరించింది. దీంతో రైతులు నాటి నుంచి అక్కడే మకాం వేశారు. కాగా, శంభు సరిహద్దును తెరువాలని, ఏడు రోజుల్లో ట్రాఫిక్‌ను పునరుద్ధరించాలని హర్యానా ప్రభుత్వాన్ని పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదేశించింది. జూలై 10న ఈ మేరకు తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలను రైతులు స్వాగతించారు. దేశ రాజధానికి తమ పాదయాత్రను తిరిగి ప్రారంభిస్తామని ప్రకటించారు. మరోవైపు హైకోర్టు ఆర్డర్‌ను సుప్రీంకోర్టులో హర్యానా ప్రభుత్వం అప్పీల్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం దీనిపై విచారణ జరిపింది. 'ఒక రాష్ట్రం హైవేను ఎలా అడ్డుకుంటుంది? ట్రాఫిక్‌ను నియంత్రించాల్సిన బాధ్యత ఉంది. దానిని తెరువాలని మేం చెబుతున్నాం. కానీ వాహనాల కదలికలను నియంత్రించండి' అని జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అన్నారు. హర్యానా ప్రభుత్వం తరపు న్యాయవాదికి ఈ మేరకు సూచించారు.

## జూన్ 25ను 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించిన కేంద్రం



కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 25ను రాజ్యాంగ హత్యా దినంగా ప్రకటించింది. 1975 జూన్ 25న ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని ప్రకటించారు. కేంద్రమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా కేంద్రం నిర్ణయాన్ని ప్రకటించారు. ఎమర్జెన్సీని విధించడం ద్వారా ప్రజాస్వామ్య ఆత్మను హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ సమయంలో లక్షల మందిని జైళ్లలో పెట్టారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో మీడియా గొంతు కూడా నొక్కారన్నారు. ఎమర్జెన్సీ చీకటి రోజుల నాటి అమానవీయ హింసను భరించిన వారందరికీ ప్రతి సంవత్సరం ఆ రోజు నివాళులు అర్పించనున్నట్లు తెలిపారు. 1975 జూన్ 25న ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయికస్థితిని విధించి ప్రజాస్వామ్యం గొంతును నులిమేశారన్నారు. కారణం లేకుండానే లక్షలాది మందిని జైల్లో పెట్టారన్నారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ప్రతి సంవత్సరం రాజ్యాంగ హత్యా దినంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వాలి



**న్యూఢిల్లీ:** బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వడాన్ని కోర్టులు తగ్గించుకోవాలని, ఎటువంటి కారణం లేకుండా మెకానికల్‌గా స్టే ఆదేశాలు ఉండరాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. అయితే అత్యంత అరుదైన కేసుల్లో మాత్రమే బెయిల్ రిలీఫ్‌ను అడ్డుకోవాలని కోర్టు అభిప్రాయపడింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాషిలతో కూడిన ధర్మాసనం ఓ కేసులో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. చాలా క్యాజువల్‌గా బెయిల్‌పై స్టే ఇచ్చి, నిందితుడి స్వేచ్ఛను అడ్డుకోరాదు అని ధర్మాసనం తెలిపింది. ఉగ్రవాదం లాంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని స్టేతో అడ్డుకోవచ్చు అని, కానీ ప్రతి కేసులో నిందితుడి స్వేచ్ఛను హరించలేమని, ఇది ప్రమాదకరంగా మారుతుందని, అప్పుడు ఆర్టికల్ 21 పరిస్థితి ఏంటని సుప్రీం బెంచ్ ప్రశ్నించింది. మనీల్యాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న పర్విందర్ సింగ్ ఖురానా వేసిన పిటీషన్‌పై సుప్రీం ఈ తీర్పును ఇచ్చింది. పర్విందర్ కేసులో ట్రయల్ కోర్టు ఇచ్చిన బెయిల్ ఆదేశాలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. దీంతో ఆ నిందితుడు సుప్రీంను ఆశ్రయించారు. చాలా క్యాజువల్ పద్ధతిలో బెయిల్ ఆదేశాలపై స్టే ఇవ్వరాదు అని కోర్టులకు సుప్రీం ఆదేశించింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై షాక్ వ్యక్తం చేసిన సుప్రీం.. ఒకవేళ ఆ వ్యక్తి ఉగ్రవాది కానప్పుడు, అతనికి స్టే విధించాల్సిన అవసరం ఏమి ఉందని జస్టిస్ ఓకా తెలిపారు.

## స్మృతి ఇరానీని ఎవరూ దూషించవద్దు



ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ అమేథీ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి కిశోర్ లాల్ శర్మ చేతిలో ఆమె పరాజయం చవిచూశారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు ఆసక్తికర ట్వీట్ చేశారు. గెలుపోటములు జీవితంలో భాగమని పేర్కొన్నారు. స్మృతి ఇరానీ పట్ల అసహ్యకరమైన భాష ఉపయోగించడం మానుకోవాలని హితవు పలికారు. 'స్మృతి ఇరానీ కానీ, మరే నేతపై అయినా సరే, అవమానకరమైన పదజాలంతో విమర్శలు చేయవద్దని నేను ప్రతి ఒక్కరినీ కోరుతున్నా' అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ఇతరులను అవమానించడం, బాధపెట్టడం అనేది బలం కాదు... బలహీనతకు సంకేతం అని పేర్కొన్నారు. స్మృతి ఇరానీ ఎట్టకేలకు ఢిల్లీలో తాను నివాసం ఉంటున్న ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేశారు. దీనిపై కాంగ్రెస్ వర్గాల నుంచి వ్యంగ్యాస్త్రాలు, విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# నేను సీఎం కావడం కొందరికి ఇష్టం లేదు

- మా ప్రభుత్వంలోనూ తప్పులు జరిగాయి..
- అధ్వానంగా మారిన ముడా
- అవినీతిపై దర్యాప్తు చేపట్టిన ఐఏఎస్ అధికారులు

**బెంగళూరు:** మైసూరు నగరాభివృద్ధి సంస్థ ముడా అధ్వానంగా మారిందని దారిలోకి తీసుకువస్తానని సీఎం సిద్దరామయ్య వెల్లడించారు. శుక్రవారం మైసూరులోని నివాసం వద్ద ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఇదే సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ.. 'ముడా' అవినీతిపై ఇద్దరు ఐఏఎస్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారన్నారు. సమగ్ర నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటామన్నారు. బీజేపీ పాలనలోనే కాకుండా తమ ప్రభుత్వంలోనూ తప్పులు జరిగాయని వాటిని సరిచేస్తానన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలకు తాను రెండోసారి ముఖ్యమంత్రి కావడమే ఇష్టం లేదన్నారు. తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. చట్టపరంగా విచారణ సాగుతున్న వివాదంపైనా రోజూ పనిగట్టుకుని ఆరోపణలు చేస్తున్నారన్నారు. తన భార్య పార్వతి పేరిట ఇంటి స్థలం కేటాయించడం అక్రమమే కాదన్నారు. బీజేపీ వ్యవధిలోనే తన భార్యకు ఇంటి స్థలం మంజూరు చేశారన్నారు. స్థలం వచ్చినప్పుడు తాను ప్రతిపక్ష నేతగా ఉన్నానన్నారు. ముడా తప్పు చేసి ఆతర్వాత పరిహారంగా స్థలం ఇచ్చిందన్నారు. భూమి కోల్పోయిన మేం స్థలం పొందడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమకు ఇచ్చిన స్థలం వారే వాపసు తీసుకుని వడ్డీతో కలిపి రూ.62 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాను రెండోసారి సీఎం కావడాన్ని జీర్ణించుకోలేని కొందరు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు.



# ఐటీ పేయర్స్‌కు నో రుణమాఫీ

-మొదటిపేజీ తరువాయి

దీని ప్రకారం అసలు రాష్ట్రంలో ఐటీ కడుతున్న వారు ఎంతమంది..? పన్ను కట్టకపోయినా ఐటీ రిటర్న్‌లు దాఖలు చేస్తున్న వారు ఎంతమంది..? అనే వివరాలను కేంద్రం నుంచి తెప్పించుకున్నారు. కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం-కిసాన్ పథకంలోనూ ఐటీ చెల్లింపుదారులు, రాజకీయ నేతలను మినహాయించారు. ఈక్రమంలోనే పన్ను చెల్లించే వారిని రుణమాఫీ నుంచి మినహాయించే అవకాశం ఉంది. అయితే పిల్లల చదువుకోసం, ఇంటి నిర్మాణం కోసం రుణాలు తీసుకున్న కొందరు రైతులు...పన్నులు చెల్లించకున్నా ఐటీ రిటర్నులు దాఖలు చేస్తున్నారు. ఇలాంటి వారికి రుణమాఫీ వర్తింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. పీఎం-కిసాన్ పథకం మార్గదర్శకాలనే దాదాపు రైతురుణ మాఫీకి వర్తింపజేసే ఆలోచనలో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగు ల్లోనూ ఎక్కువ జీతం తీసుకునేవారిని మినహాయించి... చిరుద్యోగుల కు మాత్రం రుణమాఫీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే గత ప్రభుత్వాలు అందరికీ రుణమాఫీ వర్తింపజే యడం వల్ల ప్రజాధనం వృధాకావడమే గాక... ప్రభుత్వంపైనా భారం పడింది. అందుకే ఈసారి బడాబాబులకు , రాజకీయ నేతలను మినహాయించడం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు మరింత న్యాయం చేయాలని రేవంత్‌రెడ్డిప్రభుత్వం భావిస్తోంది. రెండు రోజుల్లో ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల కానున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం రైతురుణమాఫీ( అమలకు ఆగస్టు 15 డెడ్‌లైన్‌గా పెట్టుకుంది. రెండు, మూడురోజుల్లో మార్గదర్శకాలతో కూడిన జీవో విడుదల కానుంది. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రైతుల నుంచి స్వీకరించనున్నారు. రైతు రుణాలు మాఫీకి





దాదాపు 31వేల కోట్లు అవసరం కానున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంత నిధులు సేకరించిన ప్రభుత్వం..ఈనెల రోజుల్లోనే మిగిలిన నిధులను సమకూర్చుకోనుంది. అటు లబ్ధిదారుల ఎంపికపైనా బ్యాంకులు తీవ్రంగా కసరత్తు చేస్తున్నాయి. రేషన్‌కార్డు, సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రైతుల గుర్తింపు జరుగుతోంది. ఆధారాకార్డుల ద్వారా నెంబర్లు సరిచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికలహామీలో రైతురుణాలమాఫీ అంశం అత్యంత కీలకమైనది.అధికారంలోకి వచ్చిన అర్హులైన లబ్ధిదారులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణాలు మాఫీ చేయనున్నట్లు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. రుణమాఫీ అంశం గత ఎన్నికల్లో కీలకంగా మారింది.ఒకరకంగా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎంతో ఉపయోగకరమైన ఈ హామీని అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. ఎంత ఖర్చు అయినా వెనకాడేది లేదని తేల్చిచెప్పారు. ఆగస్టు 15 కల్లా రైతుల రుణాలు మాఫీ చేస్తానంటూ డెడ్‌లైన్ విధించారు.

# టార్గెట్ ఎందుకు మిస్సైంది

-మొదటిపేజీ తరువాయి

పార్టీ నేతల వల్లే ఓడిపోయామని ఎక్కువ మంది చెబుతున్నట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్ నగర్ లోక్ సభ స్థానంలో అన్ని చోట్లా కాంగ్రెస్ గెలిచినప్ప టికీ.. లోక్ సభ ఎన్నికల్లో అక్కడ బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి గట్టి పోటీ ఇచ్చినప్పటికీ చివరిలో పరాజయం ఎదురైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో మంచి మెజార్టీ వచ్చినా ఇతర చోట్ల బీజేపీ అభ్యర్థికి ఓట్లు పడటంతో వంశీచందర్ రెడ్డి స్వల్ప తేడాతో పరాజయం పాలయ్యారు. అలాగే సికింద్రాబాద్ , నిజామాబాద్, ఆదిలాబాద్, చేవెళ్ల, మెదక్ వంటి చోట్ల గెలుపు అవకాశాలు ఉన్నా.. సద్వినియోగం చేసుకోలేకపోయా రన్న దిశగా కురియన్ కమిటీ పరిశీలన జరుపుతున్నట్లుగా తెలుస్తోంది. పార్టీ నేతలు తమకు ఎలా సహకరించలేదో చెబుతూ.. వారికి పట్టు ఉన్న పోలింగ్ బూత్‌లలో అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు.. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల వివరాలను కురియన్ కమిటీ ముందు పెడుతున్నట్లుగా చెబుతున్నారు. గాంధీ భవన్‌లో కురియన్ కమిటీతో భేటీ అయ్యేందుకు కొంత మంది గెలిచిన అభ్యర్థులతో పాటు మరికొంత మంది టిక్కెట్ ఆశించి భంగపడినవారు కూడా వచ్చారు. క్షేత్ర స్థాయిలో



పర్యటనలు జరిపి నివేదికను హైకమాండ్ ను కురియన్ కమిటీ సమర్పించనుంది. అయితే ఇది.. ఎవరిపైనా ఫిర్యాదులు చేయడానికి లేదా ఫలనా వాళ్ల తప్పు ఉందని చెప్పడానికి కాదని.. కేవలం పార్టీ వైపు నుంచి ఏమైనా తప్పులు జరిగిదే దిద్దుకోవడానికి హైకమాండ్ చేస్తున్న ప్రయత్నమేనంటున్నారు. ఇలాంటి కమిటీలు ఒక్క తెలంగాణ కే వేయలేదని.. మరో ఐదారు రాష్ట్రాలకు? వేశారని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ గెలుస్తుందనుకున్న లోక్‌సభ స్థానాల్లో ఓటమికి కారణాలపై వారిని కమిటీ సభ్యులు ఆరా తీస్తారు. రెండో రోజు పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ అవుతారు. లోక్‌సభ ఎన్నికల్లో ఫలితాలకు క్షేత్రస్థాయిలో నేతల పనితీరు, అసెంబ్లీ సెగ్మెంట్లవారీగా ఓటమికి కారణాలను అడిగి తెలుసుకుంటారు. మూడో రోజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నుంచి అభిప్రాయాలు స్వీకరిస్తారు. ఆ తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలకు కమిటీ సభ్యులు వెళతారా..? లేదా..? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రధానంగా చేవెళ్ల, మల్కాజిగిరి, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, సికింద్రాబాద్ వంటి స్థానాల్లో పార్టీ ఓటమికి దారితీసిన పరిస్థితులేమిటనే కోణంలో అధిష్ఠానం ఆరా తీస్తోంది.ఈ లోక్‌సభ స్థానాల పరిధిలోని పలు అసెంబ్లీ సెగ్మెంట్లలో గత నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నెగ్గినా లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిపై కమిటీ విశ్లేషణ జరుపుతుందని సమాచారం. ఆయా స్థానాల నేతలు తగు సమాచారంతో హాజరుకావాలని ఇప్పటికే వారికి పార్టీ సూచించింది. కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో స్థానిక నేతలు సరిగా పనిచేయలేదనే ఆరోపణలు సైతం ఉండటంతో వారి గురించి వివరాలు సేకరించనుంది. నేతల పనితీరు, పోల్ మేనేజ్‌మెంట్‌కు తీసుకున్న చర్యలు, పార్టీ ప్రచారం జరిగిన తీరు, నేతల మధ్య సమన్వయం ఎలా ఉంది అనే కోణాల్లో కమిటీ సమాచారం అడగనుందని తెలుస్తోంది.

# మల్లారెడ్డి మాస్టర్ ప్లాన్ ఏంటీ

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మాస్ లీడర్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే నేత మాజీ మంత్రి మల్లారెడ్డి. మాస్ మల్లన్నగా అందరూ ముద్దుగా పిలుచుకునే మల్లారెడ్డి తన రాజకీయ జీవితాన్ని కీలక మలుపు తిప్పాలని నిర్ణయించుకున్నారట. స్వతహాగా వ్యాపారవేత్త అయిన మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేతగా బాగా ఫేమస్ అయ్యారు. ఇక 2014లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి.. తన క్రేజ్ ను మరింత పెంచుకున్నారు. మల్లారెడ్డి అంటేనే ఓ బ్రాండ్‌గా అందరికీ గుర్తిండిపోయారు. 2014లో తొలిసారిగా మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన మల్లారెడ్డి? ఆ తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరి? రాష్ట్రమంత్రి కూడా అయిపోయారు.ఇక గత ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచినా, బీఆర్ఎస్ ఓడిపోవడంతో మల్లారెడ్డికి కష్టాలు ఎక్కువయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన మల్లారెడ్డి అప్పట్లో విసిరిన చాలెంజ్ లతో ప్రత్యర్థుల సంఖ్యను పెంచుకున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో వ్యక్తిగతంగా కూడా మల్లారెడ్డికి పొసగకపోవడంతో ఇప్పుడు రాజకీయంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ ఓడిపోవడం, కాంగ్రెస్ ప్రభుత్వానికి టార్గెట్‌గా మారడంతో అండ కోసం ఎదురుచూసిన మల్లారెడ్డి బీజేపీలో చేరాలని? ఆ పార్టీతో టచ్ లోకి వెళ్లారని ప్రచారం జరిగింది. కానీ, మల్లారెడ్డికి బీజేపీలో చేర్చుకునే విషయంలో సానుకూల స్పందన లేకపోవడంతో మరింత ఇబ్బందులు పెరిగిపోయాయట. ఐతే ఈసారి మల్లారెడ్డి వేసిన ప్లాన్‌తో మొత్తం తెలంగాణ రాజకీయం రక్తి కట్టేలా కన్పిస్తోందప్రస్తుతం మల్లారెడ్డితోపాటు ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ఉన్నారు. బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఈ ఇద్దరూ తొలుత కాంగ్రెస్‌లోకి వెళ్లాలని భావించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోనే విభేదాలు ఉండటంతో ఆ పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో మల్లారెడ్డి విద్యాసంస్థల్లో ఆక్రమణల తొలగింపునకు ప్రభుత్వం పూనుకోవడం, వరుసగా కేసులు నమోదు చేయిస్తుండటం, తన



నియోజకవర్గంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు, కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటూ తనను ఒంటరిని చేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తుండటం వల్ల? హస్తం పార్టీతో చేతులు కలపాలనే ఆలోచనను విరమించుకున్నారు మల్లారెడ్డి.ఆ తర్వాత కమలం గూటికి చేరేందుకు ప్రయత్నించారు. కావాలంటే రాజీనామా చేసైనా బీజేపీ తరఫున పోటీ చేసి గెలుస్తానంటూ ఆఫర్ కూడా ఇచ్చారట. అయితే కారణమేదైనా బీజేపీ నుంచి కూడా రెడ్ సిగ్నలే పడింది. ప్లాన్ ం కింద కాంగ్రెస్, ప్లాన్ ఃగా బీజేపీని ఎంచుకున్న మల్లారెడ్డి.. ఆ రెండు పార్టీల నుంచి ప్రతికూల స్పందనే ఎదురవడంతో ఈ సారి గమ్మత్తైన ప్లాన్ వేశారు. అదే తన పొలిటికల్ కెరీర్‌ను ప్రారంభించిన టీడీపీలో చేరడం ద్వారా తన రాకను అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ నేతలకు ఒకేసారి చెక్ చెప్పాలని భావిస్తున్నారు మల్లారెడ్డి.తెలంగాణలో టీడీపీకి పెద్దగా బలం లేకపోయినా, తనకు ప్రభుత్వం నుంచి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే టీడీపీలో చేరడం కూడా మంచిదే అన్న ఆలోచనలో పడ్డారు మల్లారెడ్డి. ప్రస్తుతం తెలంగాణ టీడీపీకి పెద్ద దిక్కు లేకపోవడం కూడా తనకు కలిసివస్తుందని భావిస్తున్నారు. తనతోపాటు ఒకరిద్దరు ఎమ్మెల్యేలను టీడీపీలోకి తీసుకువెళ్లి.. ఆ పార్టీ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడిగా చక్రం తిప్పాలని భావిస్తున్నారట మల్లన్న. ప్రస్తుతం బీజేపీ-టీడీపీ మధ్య పొత్తు ఉండటం, కేంద్రంలో టీడీపీ కీలకంగా మారడంతో తాను టీడీపీలో ఉంటే తనకు ఇండైరెక్ట్‌గా బీజేపీ మద్దతు ఉంటుందని భావిస్తున్నారు మల్లన్న. అదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మధ్య సత్సంబంధాలు ఉండటంతో? తెలంగాణ ప్రభుత్వం తన వైపు చూసే అవకాశమే ఉండదని ప్లాన్ చేస్తున్నారట మల్లన్న?తెలంగాణలోనూ తన అస్థిత్వాన్ని కాపాడుకోవాలని చూస్తున్న టీడీపీ? మల్లారెడ్డి వంటివారు చేరతామంటే కాదనడనే ధీమాలో మల్లన ఉన్నారని తెలుస్తోంది. దీంతో తన మదిలోని ఆలోచనను సన్నిహితులతో పంచుకున్నారట.. ఇక టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తన ప్రతిపాదనను తీసుకెళ్లేందుకు అడుగులు వేస్తున్నారని సమాచారం. టీడీపీలో చేరితే ప్రస్తుతానికి తనకు ఉన్న ముప్పు నుంచి తప్పించుకోవచ్చని.. నాలుగున్నరేళ్ల తర్వాత జరిగే ఎన్నికల్లోనూ బీజేపీతో అలయెన్స్‌తో రాజకీయంగా చక్రం తిప్పవచ్చనే అంచనాలో ఉన్నారట మల్లన్న.టీడీపీ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మల్లారెడ్డి.. మళ్లీ టీడీపీ గూటికే వెళతారనే ప్రచారం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది. వాస్తవానికి సీఎం రేవంత్‌రెడ్డికి, మల్లారెడ్డికి టీడీపీలో ఉన్నప్పుడే విభేదాలు మొదలయ్యాయి. అప్పటి విబేధాలను ఇప్పుడు పరిష్కరించుకునేందుకు అదే టీడీపీని వాడుకోవాలని మల్లారెడ్డి చూడటం ఆసక్తికరంగా మారింది. ఇక బీజేపీ కూడా టీడీపీ మిత్రపక్షం కావడం వల్ల భవిష్యత్‌లో ఎలాంటి రాజకీయ మార్పులు జరిగినా తాను సేఫ్ జోన్‌లో ఉంటారనే ఆలోచనతోనే టీడీపీయే బెస్ట్ చాయిస్‌గా ఎంచుకోవాలని మల్లారెడ్డి ఆలోచిస్తున్నారని అంటున్నారు. మొత్తానికి మాస్ మల్లన్న పొలిటికల్ యాక్షన్‌పై తెలంగాణలో హాట్ డిబేట్ జరుగుతోంది.

## గులాబీ నేతల్లో మౌనం?

-మొదటిపేజీ తరువాయి

న్యాయవాదులతో చర్చలు అంటూ బయటకు చెప్తున్నా, అసలు కారణం వేరే ఉందని పార్టీలో తీవ్రంగా చర్చ జరుగుతుంది. బీజేపీతో పొత్తు వైపుగా బీఆర్ఎస్ వెళుతుందని మరో వైపు బయట ప్రచారం జరుగుతుంది. అసలు ఢిల్లీలో ఆ ఇద్దరు నేతలు ఎవరిని కలిశారు ఎవరితో సంప్రదింపులు జరిపారు అన్నదీ సస్పెన్స్ గానే మిగిలింది. అటు ఢిల్లీ నుంచి రాగానే ఆ ఇద్దరు నేతలు వరుసగా రెండు రోజుల నుంచి ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ తో భేటీ అయ్యారు. రోజంతా ఢిల్లీ పరిణమాలపై చర్చలు జరుపారు.తాజా రాజకీయ పరిణామాలను బట్టి చూస్తే, ఇప్పుడు బీఆర్ఎస్ ముందున్న సవాలు రెండు. ఒకటి పార్టీని కాపాడుకోవడం, పార్టీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడం. రెండు కేసుల నుంచి బయటపడడం, కొత్తగా రాబోయే కేసులను ఎదుర్కోవడం. ఈ రెండు అంశాలపైనే రెండు రోజులుగా తీవ్రమైన చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ భవిష్యత్తును కాపాడుకుని, ఎమ్మెల్యేలు చేజారుతున్న కిందిస్థాయి క్యాడర్‌ను కాపాడుకోవాలని ఆలోచన. మరోవైపు ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు తీవ్రతరం చేయాలి. కలిసి వచ్చే పార్టీలు సంఘాలతో ఒక వేదిక క్రియేట్ చేయాలనేది మరో ఆలోచనగా కనిపిస్తోంది.వీటన్నిటితోపాటు ప్రభుత్వం వేసిన రెండు కమిషన్లతోపాటు రాబోయే రోజుల్లో మరిన్ని అంశాలపై ఇంకొన్ని కేసులు బీఆర్ఎస్‌కు ఛాలెంజ్‌గా మారనున్నాయి. వాటిని కూడా సమర్థవంతంగా ఎదుర్కొని అవినీతి మరకలు పార్టీకి అంటకుండా చూసుకోవడం ఇప్పుడున్న పెద్ద సవాల్. ఈ రెండు అంశాలపైన త్వరలో అత్యంత కీలక నిర్ణయాలు ఉంటాయని పార్టీలో అంతా భావిస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితిగా మారిన తర్వాతే డౌన్ ఫాల్ స్టార్ట్ అయిందని కార్యకర్తల అభిప్రాయం. పార్టీకి సంబంధించిన సీనియర్ లీడర్ వినోద్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. టెక్నికల్ గా పార్టీ పేరును ఇప్పటికిప్పుడు మార్చే అవకాశం లేకున్నా, ఇందుకోసం ఓ ప్రత్యామ్నాయ ఆలోచన చేయాలని కూడా గులాబీ అధిష్టానం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## టీబీజేపీ కొత్త బాస్ ఎవరు



-మొదటిపేజీ తరువాయి

వికాసం ఖాయం అనేలా తన కేడర్ ను బలపరుచుకుంది. ఈ క్రమంలోనే రాష్ట్రానికి ఒక బలమైన దిశానిర్దేశం చేసే నాయకుడు ఉండాలని భావిస్తోంది. అయితే కొత్త జాతీయ అధ్యక్షుడి నియామకం ఆలస్యమవుతుండడంతో.. పలు రాష్ట్రాల్లో అధ్యక్షుల మార్పుపై హైకమాండ్ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది.హర్యానా ఎన్నికల నేపథ్యంలో ముందుగా అక్కడ బీజేపీ చీఫ్‌ను ప్రకటించారు. ఆ రాష్ట్ర అధ్యక్షుడిగా మోహన్‌లాల్ బడోలీకి బాధ్యతలు అప్పగించారు. త్వరలోనే తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లోనూ అధ్యక్ష మార్పులు ఉంటాయని తెలుస్తోంది. కిషన్‌రెడ్డి కేంద్ర కేబినెట్‌లో ఉన్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా అధ్యక్ష బాధ్యతల్ని మరొకరికి అప్పగించేలా కసరత్తు జరుగుతోంది. గతంలో బండి సంజయ్ కు ఇచ్చిన తరుణంలో తిరిగి ఆయనకే అధ్యక్షుడి పగ్గాలు అప్పగిస్తారన్న చర్చ ఓ వర్గంలో జరుగుతోంది. అయితే ఆయనకు కూడా రాష్ట్ర అధ్యక్షునిగా పదవి దక్కే అవకాశాలు కనపించడం లేదు. దీనికి కారణం ఆయనను కూడా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి పదవి వరించడమే. దీంతో ఇక మిగిలింది ఈటల, ధర్మపురి అర్వింద్, రఘునందన్. ఈ ముగ్గురిలో ఈటలకు అవకాశాలు అధికంగా ఉండటానికి కారణం రాష్ట్రంలో సీనియర్ నేత, బీఆర్ఎస్ లో ఉండి అక్కడి పరిస్థితులు కేసీఆర్ వ్యూహాలు బాగా తెలిసిన వ్యక్తి కావడంతో ఆయనకే రాష్ట్ర అధ్యక్షుడి పదవి దక్కుతుందని ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. ఏది ఏమైనా మరో 20 రోజుల్లో తెలంగాణ రాష్ట్ర బీజేపీ కొత్త రథసారధి ఎవరనే ఉత్కంఠకు తెర తొలగనుంది.

## శాకంబరీ దేవి అలంకారంలో ఉజ్జయిని మహంకాళి

**సికింద్రాబాద్ :** శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారు శుక్రవారం రోజున శాకంబరీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. వ్వమనున్నారు. ఈ మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి గుత్తా మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం లో పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఆషాడ బోనాల జాతరలో భాగంగా ఇప్పటికే అమ్మవారి ఘటోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా ప్రారాంబమై కొనసాగుతుంది. ఆలయానికి రాలేని భక్తులు అమ్మవారిని తమ ఇళ్ళ ముందే దర్శించుకుని పూజలు నిర్వహించుకునే విధంగా ఘటాన్ని పురవీధుల్లో ఊరేగిస్తారు .ఇప్పటికే పలు వీధుల్లో అమ్మవారి ఘటం భక్తులకు దర్శనమిచ్చింది. శుక్రవారం అమ్మవారు శాకంబరి దేవిగా భక్తులుకు దర్శనం ఇవ్వ నున్నారు.అమ్మవారిని చూసి పూజలు నిర్వహించేందుకు జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు .ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు . శాకాంబరి దేవి గా అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్న నేపథ్యంలో వివిధ రకాలైన కూరగాయలతో ఆలయంతో పాటు గర్భగుడిని కూడా అలంకరణ చేసారు. ఇదే సమయంలో ఆలయం మొత్తాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు . శాఖాంబరి దేవిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్న నేపథ్యంలో సుమారు నాలుగు వేల కిలోల వివిధ రకాల కూరగాయలతో ఆలయంలో అలంకరణ చేసారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు ఈఓ మనోహర్ రెడ్డి వెల్లడించారు.

## భద్రాద్రిలో స్వల్పంగా పెరిగిన నీటిమట్టం



**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరుగుతుంది. మూడు రోజుల క్రితం 4,లేదా 5 అడుగుల మేర ప్రవహించి స్వల్పంగా పెరిగిన గోదావరి నీటిమట్టం ఈరోజు ఉదయానికి 11.5 అడుగులు చేరి ప్రవహిస్తోంది. కొన్ని రోజులుగా నీటిమట్టం తక్కువగా ఉండి ప్రవహించిన గోదావరి ఎగువన కురుస్తున్న వర్షాలకు స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. గోదావరి ఎగువ ప్రాంతంలో ఉన్న చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు ఎగువన ఉన్న ఛత్తీస్గఢ్ నుంచి వర్షపునీరు రావడంతో తాలిపేరు వద్ద అన్ని గేట్లను వదిలి దిగువన ఉన్న గోదావరి లోనికి నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం 11.5 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం సాయంత్రానికి మరో రెండు అడుగులు వరకు చేరవచ్చు అని సి డబ్ల్యూ సి అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు గోదావరి వరద ముంపు ప్రాంతాలను గుర్తించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎడారిని తలపించిన గోదావరి నేడు ఎగువ నుంచి వస్తున్న వరద నీటి వల్ల జలకళను సంతరించుకుంది. గోదావరికి కొత్తనీరు చేరడంతో భద్రాచలం వద్ద గోదావరి పరివాహక ప్రాంతం వరద నీటితో కళ కళ లాడుతోంది. స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద ఇసుకలో ఉన్న గోదావరి నీటిమట్టం క్రమంగా స్నానగట్టాల మెట్ల వద్దకు చేరుకుంటుంది.

# రాహుల్ దమ్ముంటే ఓయూలో తిరగగలవా?

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్ :** బీజేపీ కార్యవర్గ సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిరుద్యోగం అంటువ్యాధిలా వ్యాపిస్తోందంటూ మాట్లాడుతున్న రాహుల్ గాంధీకి నేను సవాల్ చేస్తున్నా. మీ పార్టీయే తెలంగాణలో అధికారంలో ఉంది కదా. ఉస్మానియా యూనివర్శిటీలో తిరిగే దమ్ముందా? అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన మోసాలను గుర్తించి బీజేపీకి 8 ఎంపీ సీట్లు అందించి తెలంగాణలో బీజేపీయే ప్రత్యామ్నాయం అని తీర్పునిచ్చిన తెలంగాణ ప్రజలకు ఇదే నా సెల్యూట్" అని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సమావేశానికి వచ్చిన వారితో కలిసి లేచి నిలబడి 'తెలంగాణ ప్రజలకు సెల్యూట్' చేశారు. శంషాబాద్ సమీపంలోని మల్లికా కన్వెన్షన్ లో జరిగిన బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో బండి సంజయ్ 3వ సారి మోదీ ప్రభుత్వానికి అవకాశమిచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.

తెలంగాణ ప్రజలకు, బీజేపీకి విడదీయరాని బంధముంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష్మణ్ ఆధ్వర్యంలో 4 ఎంపీ సీట్లను అందించారు. మొన్నటి ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు, 8 ఎమ్మెల్యే సీట్లు అందించి కాంగ్రెస్ కు బీజేపీయే ప్రత్యామ్నాయం అని నిరూపించారు. ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా అన్నింటినీ భరిస్తూ, తెగిస్తూ పోరాడుతున్నందునే బీజేపీపట్ల తెలంగాణ ప్రజలకు నమ్మకం ఏర్పడింది.



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను చూసి మోసపోయారని తెలుసుకున్న ప్రజలు 8 ఎంపీ సీట్లు గెలిపించి మోదీకి పట్టం కట్టారు. ఎంపీ ఎన్నికల్లో జవాన్ ను అడిగినా, మహిళలను అడిగినా, చివరకు సామన్య ప్రజలను ఎవరిని అడిగినా 'మోదీ'యే మాకు గ్యారంటీ అని చెబుతున్నారు. వార్డు మెంబర్ నుండి ఇతర పార్టీల ప్రజా ప్రతినిధులు కూడా మోదీయే గ్యారంటీ అని చెబుతూ బీజేపీకి ఓటేశారు.

మోదీ ప్రభుత్వం మళ్లీ వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ విష ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదు. ఈ దేశానికి గ్యారంటీ మోదీయేనని నిరూపించారు. మోదీ స్ఫూర్తితో తెలంగాణలోనూ రామరాజ్యం రావాలని ప్రజలు భావిస్తున్నారు. బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు మరువలేనివి. ఎన్ని కేసులు ఎదురైనా తెగించి కొట్లాడారు. పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మోదీ సంక్షేమ పథకాలను, విజయాలను వివరించి పనిచేశారు. కార్యకర్తల కష్టార్జితంతోనే బీజేపీ అధికారంలోకి వచ్చింది. కార్యకర్తలు తమ భుజంపై కాషాయ జెండాను మోశారు. వారందరికీ నా సెల్యూట్ తెలంగాణలో కాంగ్రెస్ లేదంటే బీఆర్ఎస్ మాత్రమే అధికారంలో ఉండాలని ఆ రెండు పార్టీలు కుట్ర చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాయి. ఈ దేశం సుభిక్షంగా ఉండాలంటే... ఈ దేశ ప్రజల బతుకులు బాగుపడాలంటే మోదీయే ప్రధానిగా ఉండాలని బీజేపీకి ఓటేశారు.. ఈసారి తెలంగాణలోనూ అధికారంలోకి రాబోయేది బీజేపీ మాత్రమేనని ఘంటాపథంగా చెబుతున్నా. కాంగ్రెస్ 6 గ్యారంటీల పేరుతో దారుణంగా మోసం చింది. రైతులను మోసం చేసింది. మోదీ ఇచ్చిన మాట తప్పని వ్యక్తి. ప్రధాని కాగానే కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేశారు. కనీస మద్దతు ధర పెంచారు. సబ్సిడీలపై ఎరువులను పంపిణీ చేస్తున్నారు. నేను ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి సవాల్ చేస్తున్నా. తెలంగాణలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్సే కదా. మీకు దమ్ముంటే ఉస్మానియా వర్శిటీకి వెళ్లి నిరుద్యోగులను కలిసి మాట్లాడగలరా? అప్పుడు తెలుస్తుంది. తెలంగాణలో నిరుద్యోగం ఏ విధంగా అంటువ్యాధిలో వ్యాపిస్తుందో, కాంగ్రెస్ గెలిచి 7 నెలలైనా ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీయే అంటువ్యాధి లాంటిది. మోదీ రోజ్ గార్ మేళాతో 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తోంది. అయినా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిరుద్యోగం అంటువ్యాధిలా విస్తరిస్తోందని రాహుల్ గాంధీ చెప్పడం సిగ్గు చేటు.

బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ పార్టీ విష ప్రచారం చేసినా, రాజ్యాంగాన్ని మార్చేస్తారని అబద్దాలను ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకోకుండా నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టారు. మోదీ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు.

# హైదరాబాద్‌లో మళ్లీ తుపాకుల మోత




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో తుపాకుల మోత మళ్లీ కలకలం రేపాయి. నాంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి ఈ కాల్పు ల ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దుండగులు పోలీసుల నుంచి తప్పించుకుని పారిపోతుండగా పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తుంది ఈ ఘటనలో ఒకరికి గాయాలైనట్లు పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలో నిన్న రాత్రి నాంపల్లి రైల్వేస్టేషన్ దగ్గర ఓ వ్యక్తిపై పోలీసులు కాల్పులు జరిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్ లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో పోలీసులు అతన్ని ప్రశ్నించారు. దీంతో ఒక్కసారిగా పోలీ సులపై గొడ్డలితో దాడికి యత్నించారు. ఆ తర్వాత పారిపోయేందుకు ప్రయ త్నించగా..వారిపై పోలీ సులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని ఉస్మానికి ఆసు పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వారంతా దోపిడీ దొంగలుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి జరిగిన ఈ ఘటన గురించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండించిన నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** హైదరాబాద్ లో జర్నలిస్టులపై జరిగిన దాడిని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ అధిష్టానం తీవ్రంగా ఖండించింది. ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ అభ్యర్దులు చేస్తున్న ఆందోళను విధినిర్వహణలో భాగంగా కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై పోలీసులు దాడి చేయడం చాలా బాధాకరం అని, ఈ దాడిని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ సీనియర్ ప్రెసిడెంట్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ తీవ్రంగా ఖండిస్తున్నామని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, ఇటువంటి భౌతిక దాడులు మానవ హక్కుల ఉల్లంఘన మరియు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్న దానిక్రిందికే వస్తాయి. కాబట్టి వెంటనే సంబందిత పోలీసు ఉన్నతదికారులు చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేశారు. అనంతరం నేషనల్ మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ రావు మాట్లాడుతూ, ఇది చాలా హెయమైన చర్య ఎట్టిపరిస్థిలో మీడియా మిత్రులపై దాడికి పాలుపడిన వారిని వదిలి పెట్టవద్దు చట్టరీత్యా చర్యలు తీసుకొని మరోసారి పునరావృతం కాకుండా చూడాలని పత్రిక ముఖంగా కోరారు. ఈ క్రమములో నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అడ్వైసర్ డాక్టర్ వేల్పుల కృష్ణ యాదవ్ మరియు నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జాన్ కాంతారావులి మాట్లాడుతూ పోలీసుల అతి ఉత్సాహం మంచిదికాదు. పోలీసులకు కొట్టె అధికారం ఎవరిచ్చారు? పోలీసు అధికారులు తమ హద్దులు మీరి ఇలా మీడియా



మిత్రులపై దాడి చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు.



తెలంగాణ హైకోర్టు గవర్నమెంట్.ప్లీడర్ గా ఎన్నికైన మన వికారాబాద్ జిల్లా వాసి అనంతసేన్ రెడ్డి అన్న గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల్ కాల్మోడా గ్రామవాసి అనంత్ సేన్ రెడ్డి అన్నగారికి వికారాబాద్ జిల్లా జర్నలిస్టుల తరపున శుభాకాంక్షలు



ధారూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరుగుతున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ని పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన ఐజీ ( %×+% )సత్యనారాయణ

# స్టాంపులు, రిజిస్ట్రేషన్లా శాఖను పునర్వ్యవస్థీకరించాలి

**పలు ప్రజా సంఘాలు డిమాండ్**

జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ జిల్లాను ఆరు జిల్లాలుగా విభజించిన తెలంగాణ ప్రభుత్వం స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను పునర్వ్యవస్థీకరించకపోవడం పరి విమర్శలకు సావిస్తోంది. జిల్లాల విభజన సమయంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖపై అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం మూలంగా ఆ శాఖ ఇప్పటికే అలాగే ఉండిపోవడం తో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. జిల్లాల విభజన సమయంలో అధికారులకు ప్రజలకు పాలనపరమైన విధానాలకు అనువుగా ఉండే రీతిలో ఆయా మండలాలను ఒక యూనిట్ గా చేసి జిల్లాలో చేర్చడం జరిగింది. అయితే జిల్లాలోని రిజిస్ట్రేషన్ శాఖ ఇప్పటికి మారకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వాపోతున్నారు.వరంగల్,వరంగల్ పోర్ట్, హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉన్న మూడు సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో మండలాల విభజన సక్రమంగా జరగకపోవడం పట్ల ప్రజలు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా గా ఉన్న సమయంలో ఏర్పాటైన సబ్ రిజిస్టర్ కార్యాలయాల ఏర్పాటు హేతుబద్ధంగా జరగలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆ క్రమంలో జిల్లాలోని వివిధ సభ్యుల కార్యాలయాలలో రెండు మూడు ఆ పైన మండలాలు కలిగిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నాయి. వరంగల్ హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉండబడిన వరంగల్ రూరల్ వరంగల్ పోర్ట్ హనుమకొండ సబ్ రిజిస్టర్ పరిధిలో ఉన్న మండలాల విభజన సహేతుకంగా, హేతుబద్ధంగా జరగలేదని దాంతో ఆయా మండలాల గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు. జనగాం, మహబూబాబాద్, హనుమకొండ, పరకాల , నర్సంపేట తో పాటు ఇంకొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఎక్కువ మండలాలు ఉండడం కొన్నింటిలో తక్కువ మండలాలు ఉండి కార్యాలయాలను నిర్వహణ చేయడం కష్టసాధ్యంగా మారిందని పేరు చెప్పడానికి ఇష్టం



లేని అధికారులు అంటున్నారు. వరంగల్ రూరల్ పరిధిలో గతంలో గీసుకొండ సంగేమ్ మండలాలు పూర్తిగా ఉండగా వరంగల్ మండలం సగం గ్రామాలతో ఉండేది. దాంతో వరంగల్ మండల ప్రజలు సుదీర్ఘకాలం హనంకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్లు చేసుకోవడం ఆర్థికంగా భారవతమే కాకుండా ప్రయాణానికి తీవ్రంగా ఇబ్బందులు పడవలసి వచ్చేదని ఆవేదన పడ్డ సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇటీవల రిజిస్ట్రేషన్స్ స్టాంప్ ల శాఖ వరంగల్ మండలంలోని మిగిలిన గ్రామాలతో పాటు హనంకొండ మండలంలోని కొన్ని గ్రామాలను వరంగల్ రూరల్ పరిధిలోకి చేర్చారు. దీని మూలంగా వరంగల్ పోర్ట్ పరిధిలో ఉన్న ఐనవోలు మండలం పూర్తిగా హన్మకొండ సబ్ రిజిస్టర్ పరిధిలోకి వెళ్ళింది. దాని కారణంగా వరంగల్ పోర్ట్ కార్యాలయం ఒకే మండల పరిధిలో ఉండడం పట్ల పలు విమర్శలకు తావిస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు.

జిల్లాకో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేయాలి.

జిల్లా ప్రజలకు పాలనపరమైన సౌలభ్యాన్ని అందించాలంటే ప్రతి జిల్లాకు కొత్తగా ఆర్వో ఆఫీస్ ఏర్పాటు చేయాలని ప్రజలు తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇదిలా ఉండగా జిల్లాలు ఏర్పాటు సమయంలో ఆయా మండలాలను ఒక సబ్ రిజిస్టార్ కార్యాలయం కేంద్రంగా మండలాలను ఉంచకపోవటం పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాల విభజన ఎంత సమగ్రంగా జరిగిందో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటు సైతం అంతే అసమగ్రంగా జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న హెడ్ ఆఫీసును పునర్వ్యవస్థీకరించి ఆయా జిల్లాల పరిధిలో ఒక్కో హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగినట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖను పునర్వ్యవస్థీకరించి జిల్లాకు రిజిస్ట్రేషన్ హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ, పోలీసు శాఖను విభాగాలను విభజించినట్టుగానే స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖను విభజించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.అదే విదంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలను నూతనంగా ఏర్పాటు చేసి మండలాల విభజన సాహేతుకంగా జరగాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఒక సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో ఐదు ఆరు మండలాలు ఉండటం మరో సబ్ రిజిస్టర్ పరిధిలో ఒకటి రెండు మండలాలు ఉండడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన అధికారులు వీటిపై దృష్టి సారించి మండలాన్ని ఒక యూనిట్ గా ఆయా సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో ఉండే విధంగా చర్యలు తీసుకొని విభజన చేపట్టడంతో పాటుగా హెడ్ ఆఫీస్ ను ఏర్పాటు చేసి ప్రజలకు పాలనాపరమైన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సర్వే సర్ కార్యాలయాలలో సిబ్బంది కొరత ఉండడం అక్కడ పనిచేస్తున్న అధికారులపై భారం పడుతుందని పంపుతున్నారు. జిల్లాలోని కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న సిబ్బంది ఉన్నారని వారిలో జవాబుదారితనం లోపిస్తుందన్న అనుమానాలు ప్రజల వ్యక్తం చేస్తున్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ ఉండే విధంగా ప్రభుత్వం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** టిజిఐఐసి చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డిని జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో టీజీ ఐఐసీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు ఈ పదవిఇవ్వడంతో మరింత బాధ్యత పెరిగిందని కావున ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి అవసరాలు ఉన్న నా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు వడే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మరియు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వాస్తవ నేస్తం,భీంపూర్:** ప్రీ మాన్సూన్ లో భాగంగా 33 కేవి లైన్ మర్మతుల్ల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని. దీనితో భీంపూర్, తాంసి, తలమాడుగు, మండలాల్లోని అన్ని గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులందరూ సహకరించాలని ఏఈ శ్రావణ్ కుమార్ కోరారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com